
# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం.**

రామప్ప, సోమప్పలు ఆ ఆఫీసులో ఉద్యోగులు. రామప్ప రాయిలాంటివాడని, సోమప్ప సుడిగాలిలాంటి వాడని ప్రసిద్ధి. రామప్ప చెడుకీ, మంచికీ తొణకడు. సోమప్ప చెడుకి అగ్గిమీద గుగ్గిలమవుతాడు. మంచికి నానా హంగామా చేసి పొంగిపోతాడు. అయితే భిన్న మనస్తత్వాలున్న ఇద్దరూ మంచి మిత్రులు. రామప్ప రాయిలా వున్నా పట్టించుకోడు సోమప్ప. సోమప్ప సుడిగాలి అయినా అభ్యంతరంలేదు రామప్పకు.

## ఆకాశం నీ హద్దు

పోట్లూరు సుబ్రమణ్యం



ఆ రోజు ఆఫీసులో ఇద్దరూ తలలు వంచుకుని ఎవరి పనిలో వాళ్ళుండగా ఇద్దరి మధ్యనున్న కంకణాకారుడు శాస్త్రి టైపు చేయడం ఆపి రెండు చేతులతో ఇద్దరి నెత్తిన ఒకేసారి 'టప్'మని తట్టాడు. పరధ్యా



## ఇడ్లీ

''ఏమోయ్ సర్వర్! ఈ ఇడ్లీలో గుడ్డ పీలికలున్నాయి చూడు'' కోపంగా అరిచాడు సుధాకర్.

సర్వర్ ఆ ఇడ్లీని పరీక్షగా చూసి ఫక్కున నవ్వాడు.

''భలేవారు సార్ మీరు. ఇది గుడ్డపీలిక కాదు. బొద్దింక. నేనింకా నిజంగా గుడ్డపీలికేనేమో అని కంగారుపడ్డాను.''

## కుక్క

''సత్యం! ఆ కుక్క నన్ను చూసి అలా మెరుగుతోందేమిటి?'' స్నానం చేస్తున్న గుర్నాధం అడిగాడు.

సత్యం ఒక్కక్షణం ఆ కుక్కవైపు చూసి అన్నాడు-

''నువ్వు అదేమీ పట్టించుకోకు. తన వస్తువుల్ని ముట్టుకున్న వాళ్ళను చూస్తే అది అలాగే అరుస్తుంది. నువ్వు వంటికి రాసుకున్న సబ్బు దానిదే!''

## మీటర్

''సారీ సార్! మీటరు వేయడం మరచిపోయాను'' బాధగా అన్నాడు ఆటోడ్రైవర్.

''డోంట్‌వర్రీ బ్రదర్. నా పర్సు ఇంటి దగ్గర మర్చిపోయాను. ఇప్పుడు డబ్బులివ్వలేను. కనుక నువ్వేమీ ఫీల్ అవొద్దు'' తేలిగ్గా అన్నాడు అప్పారావు.


-వల్లూరి సోమరాజు (నీలాద్రిపురం)

## కళ్ళజోడు

''అర్జంటుగా నీ ప్రోగ్రెస్ కార్డు ఇవ్వాలా? ఇంత హఠాత్తుగా ఎందుకురా?'' అడిగింది టీచర్ రాజేష్‌ని.

''మరేంలేదు. పొద్దున మా డాడీ కళ్లజోడు పగిలిపోయింది. మళ్ళీ రేపయితే కొత్తది కొనుక్కుంటారుగా. అందుకు...'' తాపీగా అన్నాడు రాజేష్.

- కలిమిశ్రీ




నంలో వున్న రామప్ప, పళ్ళు కుట్టుకుంటున్న సోమప్పలు ఉలిక్కిపడి ఇటు చూసారు.

''కొట్టేసార్రా! మీరు గోల్డెన్ ఛాన్స్ కొట్టేసారు'' మళ్ళీ అదే చేతుల్ని పొడవుగా చాచాడు ఇద్దరికీ షేక్ హ్యాండివ్వమని.

రామప్ప షేక్‌హాండివ్వలేదుగానీ, సోమప్ప మాత్రం షేక్‌హాండిచ్చి ''ఏమిత్రా కొంపదీసి విశ్వసుందరి లారాదత్తా నాకేమైనా లవ్ లెటర్ వ్రాసిందేమిటి?'' అన్నాడు మురిసిపోతూ.

''నీ ముఖానికి అదొక్కటే తక్కువ'' అన్న శాస్త్రి రామప్ప చేయి లాక్కుని తనే షేక్‌హాండిచ్చి ''ఇద్దరూ లేవండి. క్యాంటిల్‌లో ఒకడు నాకు టిఫిన్, మరొకడు కాఫీ ఇప్పించాలి'' అన్నాడు.

''ఒరేయ్ శాస్త్రీ! అడవి పంది చేను మేసిపోతే ఊర పంది చెవులు కోసినట్లు కొడుకు పుట్టింది నీకు, పార్టీ ఇవ్వాల్సింది నువ్వు. మేమెక్కడ అడుగుతామేమోనని ముందే మా కాళ్ళకు బంధాలేస్తున్నావు'' అన్నాడు సోమప్ప తన సహజ వాగ్ధోరణిలో.

''ఒరేయ్ నిజం చెబితే మీరు నమ్మర్రా'' అంటూ శాస్త్రి టైపు మిషను క్రింద నుంచి ఒక పొడవాటి కవరు తీసి ''అదృష్టమంటే ఇలా వుండాలిరా. 'అ..ఆలు రావుగానీ అగ్రతాంబూలం కావాలి అన్నట్లు మీరు ఏ కష్టం పడకుండానే మీరు అడిగిన హౌస్ లోను నాలుగులక్షలు శాంక్షనై వచ్చేసిందిరా'' అన్నాడు కవర్లోంచి రెండు కాగితాలు తీసి చెరొకటి అందించాడు.

''థాంక్సరా శాస్త్రీ'' అని రామప్ప శాంతంగా అంటే సోమప్ప లేచి నిలబడి శాస్త్రిని కూడా లేపి కౌగలించుకుని ''మిత్రుడవంటే నువ్వేరా. నీకు కాఫీ టిఫిన్ ఏమిత్రా? సాయంత్రం సంతోష్‌లో ఇంగ్లీషు సినిమా చూపించి ప్యాలెస్ హోటల్లో పెరుగన్నం పెట్టిస్తా. ప్రామిస్'' అన్నాడు ఆనందం పట్టలేక.

''నీ సాయంత్రం ప్రపోజల్‌కు నేను ఓకే. కానీ ఇప్పుడు రామప్ప మాత్రం నాకు క్యాంటిల్‌లో కాఫీ టిఫిను ఇప్పించాలి. 'అయ్యవారు ఏం చేస్తున్నారంటే రాసిన తప్పులు దిద్దుకుంటున్నాను' అన్నాడట వెనుకెవరో టీచరు. రాత పని మళ్ళీ చేసుకుందువుగానీ లేవరా రామప్పా'' అన్నాడు శాస్త్రి.

రామప్ప వ్రాస్తున్న ఫైలు కట్టిపెట్టి శాస్త్రి, సోమప్పల వెంట క్యాంటిన్‌కు నడిచాడు.

టిఫిన్ తిన్న తరువాత కాఫీ త్రాగే సమయంలో అన్నాడు సోమప్ప-

''ఒరే రామప్పా! ఇల్లు ఎలా కట్టాలనుకుంటున్నావురా?''

''ఎలా ఏముంది? ఇటుకలతో, సిమెంటుతో, కమ్ములతో...''

''ఎక్కడ?''

''ఎక్కడేముందిరా? ఏడాది క్రిందట ... ప్రక్కప్రక్కనే స్థలాలు తీసుకున్నాంగా. అక్కడే ... బిచ్చాడు రామప్ప.

''ఒరేయ్! ఊరంతా వడ్లెండ బెట్టుకుంటే ... తోకెండబెట్టుకున్నట్లు అందరూ ఇల్లు కడుతున్నా... నువ్వు ఇల్లు కడతావా? అది మనవల్ల అవు... దర్రా? ఆ రిస్కు మనం భరించలేంగానీ ఎక్కడయి... అపార్టుమెంటులో చెరొక ఫ్లాటు కొనుక్కుందాం. ... గలు తీసి చేయి కడుక్కున్నట్లుంటుంది'' అన్నాడు.

''అపార్టుమెంటు నాకిష్టంలేదురా సోమప్పా!''

''అయితే నాలుగు లక్షల్లో ఇల్లు కట్టగలవా?''

''వచ్చినంతవరకే చాలురా!''

''నీ ఖర్మరా. నేను మాత్రం అపార్ట్‌మెంట్స్‌లో ఫ్లాటు తీసుకుంటాను'' ఖరాఖండీగా చెప్పాడు సోమప్ప.

రామప్ప మాట్లాడలేదు.

శాస్త్రి కలుగజేసుకుని ''ఒరే సోమప్పా! ఎవరి ఇష్టం వాళ్ళది. ఎవరి టేస్టు వాళ్ళది. వాడికి శ్రమపడి ఇల్లు కట్టుకోవడం ఇష్టం. నీకు రెడీమెడ్ ఫ్లాటు కొనడం ఇష్టం. వాడికి ఓపిక వుంది. నీకు లేదు. నీది మోడ్రన్ థింకింగ్. వాడిని చాదస్తం. ఇక లేవండి వెళ్దాం'' అన్నాడు కాఫీ కప్పు కింద పెట్టి.

మొత్తం బిల్లు రామప్పే చెల్లించాడు.

• • •

రోజులు గడుస్తున్నాయి. ఇద్దరికీ హౌస్ లోను చెరో నాలుగు లక్షలు వచ్చింది. రామప్ప తను కొనుకున్న స్థలంలో ఇంటికి ప్లాన్ వేయించి శంకుస్థాపన చేసి ఇల్లు కట్టడం మొదలుపెడితే రామప్ప అప్పుడే కొత్తగా మొదలుపెట్టిన ఒక పెద్ద అపార్టుమెంటు కాంప్లెక్స్‌లో ఆరులక్షలకు ఒక ఫ్లాటు సెలెక్టు చేసుకుని బిల్డర్‌కు మూడు లక్షలు చెల్లించి రిజర్వు చేయించుకున్నాడు. కాంప్లెక్స్ పూర్తయిన తరువాత మిగతా మూడులక్షలు చెల్లించి ఫ్లాటు స్వాధీనం చేసుకోవాలి. ఫస్టు, సెకెండు ఫ్లోరులు ఎనిమిది లక్షలు, థర్డ్, ఫోర్త్ ఫ్లోరులు ఆరులక్షలు. సోమప్పకు ఫోర్తు ఫ్లోరులో ఫ్లాటు దొరికింది.

రామప్ప ఎప్పుడయినా ఆలస్యంగా ఆఫీసుకు వస్తే ''ఏరా ఎంత దూరం వచ్చింది నీ ఇల్లు'' అంటూ ఎద్దేవా చేసేవాడు సోమప్ప.

''బేస్‌మెంట్ అయిపోయిందిరా. ఈ రోజు బేల్దారి రాలేదురా. పని ఆగిపోయింది. అతనికోసం తిరిగి తిరిగి వస్తున్నాను'' అనేవాడు రామప్ప నీరసంగా.

''అంతేరా! ఇప్పటికేమయింది. ముందుముందు ఉండి ముసళ్ళపండుగ. బట్ట నలక్కుండా అపార్టుమెంటులో ఫ్లాటు తీసుకోరా నాయనా అంటే నేలమీద ఇల్లే నయమంటివి. అనుభవించు'' అనేవాడు సోమప్ప.

ఇద్దరిమధ్యా కలుగజేసుకున్న శాస్త్రి ''ఒరే వాడితో

ఎందుకుగానీ అపార్టుమెంట్సులో నీ ఫ్లాటు ఎంతవ రకు వచ్చిందిరా?'' అనేవాడు.

''ఫస్ట్ ఫ్లోర్ అయిపోయిందిరా! రెండవ ఫ్లోరు మొద లయింది. అంతా బిల్డరే చూసుకుంటున్నాడు. సాయంత్రం ఇద్దరూ రండి. అపార్టుమెంట్సు కట్టే బిల్డింగు చూపిస్తాను'' అనేవాడు సోమప్ప ఖుషీగా.

అన్నట్టే ఆ సాయంత్రం ఇద్దరినీ అపార్టుమెంటు కట్టే చోటుకి తీసుకెళ్లాడు. అక్కడ బిల్డరు స్వీయ పర్యవేక్ష ణలో ఎంతోమంది వర్కర్లు పనిచేస్తున్నారు.

సోమప్ప పరిచయం చేయగా రామప్ప ఇల్లు కడు తున్నాడని తెలుసుకున్న బిల్డరు ''మేముండగా మీకెందుకండీ అంత శ్రమ'' అంటూ బాధపడి తమ అపార్టుమెంటులో ఆరవ అంతస్థులో ఒకే ఒక ఫ్లాటు మిగిలి వుందనీ, సోమప్ప స్నేహితుడు కనుక తాను కాస్త తక్కువకే ఇస్తానని తీసుకోమని చెప్పాడు. కానీ రామప్ప తనకొద్దని తల అడ్డంగా ఊపాడు.

''సార్! వాడట్టి చాదస్తపు మనిషి. ఒరే రామప్పా.. ఇల్లు అనేది ఒక తీయని కలలాంటిదిరా. కల దాచు కోవడానికే కాదురా. ఒక సోషల్ ప్రిస్టేజి కూడా ఉండాలి. అది అపార్టుమెంట్స్‌లో ఫ్లాటు తీసుకుం టేనే వస్తుందిరా'' అంటూ హితబోధ చేసాడు.

కానీ లొంగలేదు రామప్ప.

• • •

రోజులు గడుస్తున్నాయి. రామప్ప తన ఇంటికి శ్లాబ్ వేసే సమయానికి సోమప్ప అపార్టుమెంట్సులో నాలు గవ అంతస్తు కూడా పూర్తయింది. సోమప్ప ఇప్పుడు మిగతా మూడు లక్షలూ కట్టాలి. లోనులో మిగిలి ఉన్న ఒక లక్షతోపాటు రామప్ప స్థలం ప్రక్కనున్న తన స్థలం లక్ష రూపాయలకు అమ్మేసాడు. మరో లక్ష అప్పుచేసి బిల్డర్‌కు మూడులక్షలు కట్టాడు. ఫ్లాటు సోమప్ప పేరు మీద రిజిస్టర్ చేసాడు బిల్డరు.

అయితే అంతస్థుకు పది ఫ్లాట్లు లెక్కన మొత్తం ఆరంతస్థులలోని అరవై అపార్టమెంట్స్ పూర్తయితే అందరూ ఒకేసారి గృహప్రవేశం చేయాలని చెప్పాడు బిల్డరు.

''రామప్ప మనిషి తెల్లగా హంసలా ఉండేవాడు. ఎండకు తిరిగి, ఆలోచించి ఆలోచించి నల్లగా కాకిలా తయారయ్యాడు. చిరచిరలాడుతూ సింగిల్‌బెడ్ ఇల్లు కట్టుకోవడానికి ఇన్ని కష్టాలు పడేకంటే నాలాగా దర్జాగా కాలుమీద కాలేసుకుని డబుల్ బెడ్‌రూం అపార్టుమెంటు కొనుక్కునుంటే ఎంత బాగుండేది'' అని ఆఫీసులో ఇతరుల ముందు కామెంట్ చేసేవాడు సోమప్ప.

అంతేగాక ఇల్లు కట్టడం మూర్ఖుల పని అని, అపా ర్టుమెంటు కొనుక్కోవడం తెలివిగలవాళ్ల లక్షణం అని నొక్కి వక్కాణించేవాడు.

అరవై అపార్టుమెంట్లతో కూడిన ఆరంతస్థుల భవనం పూర్తయ్యేసరికి రామప్ప ఇల్లు కూడా పూర్త యింది. ఈమధ్యకాలంలో రామప్ప ఎన్నో అవస్థలు పడ్డాడు. కానీ రూపాయి అప్పు చేయకుండా శాంక్ష నైన నాలుగు లక్షలు లోనుతోనే పొదుపుగా పూర్తి చేసాడు ఇల్లు. నెలనెలా జీతంలోంచి ఈ నాలుగు లక్షలు లోన్లకు సంబంధించి వాయిదాలు తిరిగి కడుతూ కుటుంబాన్ని ఎలా నెట్టుకురావాలా అనేది ఇప్పటినుంచే ఆలోచిస్తున్నాడు.

రామప్ప గృహప్రవేశం ఈ రోజయితే సోమప్ప అపా ర్టుమెంటులో గృహప్రవేశం మరుసటిరోజు. రామప్ప గృహ ప్రవేశానికి ఆఫీసువాళ్ళంతా వచ్చారు. చిన్న ఇల్ల యినా ముచ్చటగా వుంది. అందరూ మెచ్చుకున్నా సోమప్ప మాత్రం మెచ్చుకోలేదు. పైపెచ్చు ''వీడు తెలి వితక్కువవాడు కాకపోతే నాలా అపార్టుమెంట్స్‌లో ఫ్లాటు కొనుంటే ఇంత శ్రమ తప్పేది, ఇంతకు ఇంత వైశాల్యంగల ఇల్లు వచ్చేది'' అంటూ కామెంట్ చేసాడు కూడా.

'ఎవడి చెమట వాడికి ఇంపు. పోనీరా' అంటూ సోమప్ప కోపాన్ని ఉపశమింపచేసారు సహ ఉద్యో గులు.

మరుసటిరోజే సోమప్ప తన అపార్టుమెంట్స్‌లో ప్రవే శించేది. అందరికీ అక్కడే ఆహ్వాన పత్రికలు పంచాడు సోమప్ప. ఉదయం తొమ్మిది గంటలకు సామూహిక కార్యక్రమం వుంటుంది. అంటే అపార్టుమెంట్స్‌లో చేరే వాళ్ళకు ఒకరినొకరు పరస్పర పరిచయం జరుగు తుంది. తరువాత బిల్డరు ప్రముఖ వ్యక్తిచేత మొత్తం కాంప్లెక్స్ భవనాన్ని ఓపెన్ చేయిస్తాడు. సాయంత్రం ఎవరికి వాళ్ళు తమ తమ ఫ్లాట్లలో ఇండివిడ్యువల్‌గా తమ తమ కుటుంబ సభ్యులతో గృహ ప్రవేశం చేస్తారు. ఇదీ ప్రోగ్రాం.

మరుసటిరోజు ఉదయం తొమ్మిదిగంటలకు సోమప్ప తన భార్యాబిడ్డలు తోడురాగా రామప్ప, శాస్త్రి, ఇంకా కొందరు సహోద్యోగులు సదరు గృహ లక్ష్మి అపార్టుమెంట్స్‌కు చేరుకున్నారు.

భవనం ముందు రోడ్డుమీద ట్రాఫిక్ అటూ ఇటూ ఆపేసారు. కాంప్లెక్స్ భవనం ముందు ప్రహరీని ఆను కుని షామియానాతో చిన్న స్టేజీ కట్టారు. దానిముందు రోడ్డుమీద షామియానా కట్టి దాని క్రింద కుర్చీలు వేసారు. వాటిమీద ఫ్లాటు నెంబర్లు వేసారు. దాని ప్రకారం ఆ ఫ్లాటు నెంబర్లలో అపార్టుమెంటు యజ మానులు కూర్చు న్నారు. రోడ్డుమీదే దానికి కుడివైపు వేసిన షామియానా క్రింద ఫ్లాటు యజ మానుల కుటుంబ సభ్యులు కూర్చుంటే ఎడమవైపు వేసిన షామియానా క్రింద ఆహుతులు కూర్చు న్నారు. స్టేజీమీద బిల్డరు, ఆయన

## చంద్రద్వారం

చైనాలోని ఓపాంగ్ రాజనివాసం లోకి ప్రవేశించేవారు రాజకుటుం బీకులకు హాని తలపెట్టే ఉద్దేశ్యంతో ఎవరైనా మారణాయుధాలు రహస్యంగా తీసుకువస్తే కను గొనడానికి చాలా శతాబ్దాల క్రిందటే వైజ్ఞానిక మయిన ఓ పద్ధతిని అమలుచేశారు. పాలెస్‌లో ప్రవేశించే ప్రతి ఒక్కరూ 'చంద్రద్వారం' అనబడే ఐస్కాంత ద్వారం గుండా వెళ్ళాలి. 'లోడ్‌స్టోన్' అనబడే లోహంతో తయారుచేసిన ఈ ద్వారం గుండా వెళ్ళేవాళ్ళు దుస్తులలో ఏవిధమైన లోహసా ధనాలున్నా ఆకర్షించేసుకుని బయటపెడుతుం టాయి.


## మీసాల వనిత

మీసాలు, గెడ్డం మగవారి స్వంతం. కానీ సృష్టికి విరుద్ధంగా అవి ఆడవారికి వస్తే గొప్ప విచిత్రమే కాకుండా ఆ యువతికి శాపం కూడా. ఆస్ట్రి యాకు చెందిన 'హెలీనా ఆంటోనియో' అనే 20 సంవత్సరాల యువతి భయంకరమైన సిగ్గుతో ఇల్లు విడిచి బయటకు వచ్చేదికాదు. కానీ ఓసారి బ్రిజ్ అనే చోట జరిగిన ఓ ఉత్సవానికి వెళ్ళగా ఆరుగురు హెలీనాను పెళ్ళి చేసుకోడానికి ముందుకు వచ్చారు. కానీ ఆమె నిరాకరించి, జీవి తాంతం గెడ్డం, మీసాలతో అలాగే జీవించింది.

## బాబోయ్ చాక్లెట్లు

చాక్లెట్లు పిల్లలేకాదు చాలా దేశాలలో పెద్దవాళ్ళు కూడా తింటారు. అమెరికన్లు సంవత్సరానికి ఎన్ని చాక్లెట్లు తింటున్నారని ఓ సంస్థ నిర్వహించిన సర్వేలో సంవత్సరానికి 90 కోట్ల కి.గ్రా. చాక్లెట్లు ఆప్యాయంగా తినేస్తున్నారని వెల్లడయింది.

- పి.వి. రమణకుమార్



## దర్శకురాలిగా సౌందర్య




నిర్మాతగా 'ద్వీప' చిత్రంతో కన్నడ చిత్రరంగంలోకి అడుగుపెట్టిన సౌందర్య ఇప్పుడు కన్నడ ఛానెల్‌కి సీరియల్ నిర్మించే ప్రయత్నంలో వుంది. ఈ సీరియల్‌లో నటిస్తూ నిర్మాణ బాధ్యత కూడా తీసుకోబోతోంది. త్వరలో దర్శకత్వం చేపట్టబోతున్నట్లు చెప్పింది సౌందర్య.

- మానస

## అ,ఆ,ఇ,ఈ ప్రేమకథ

టైటిలే వెరైటీగా ఉంది కదూ. అవున్మరి. ట్రెండ్ మార్చాలి కదండీ. 'నువ్వు', 'నా' మీద వచ్చే టైటిల్స్‌కి బోర్ కొట్టిన జనాలు నిర్దాక్షిణ్యంగా తిరగ్గొట్టడంతో ఇండస్ట్రీ ఇక లాభం లేదనుకుని కొత్త ట్రెండ్ సృష్టించబోతోంది. ఆ కోవలోనే అ,ఆ,ఇ,ఈ ప్రేమకథ అనే సినిమా వస్తోంది. సో బీ రెడీ ఆడియన్స్!

- ప్రియ




ఇంజనీరు, ముఖ్య అతిధి కూర్చున్నారు.

సభ ప్రారంభమయింది.

మొదట బిల్డరు బుచ్చేశ్వరరావు మాట్లాడుతూ 'తాను లాభాపేక్ష లేకుండా ఎంతో లగ్జరీగా ప్రిస్టేజీ కోసం ఈ అపార్టుమెంటు కట్టించాననీ, తను పడ్డ కష్టం గురించి, తనకు రాని లాభం గురించి చెప్పి కంట తడి పెట్టుకున్నాడు. తను ప్రతి ఫ్లాటు ముందు కట్టినంత సైజు గుమ్మడికాయ ఇంకెవరూ కట్టలేదని, అదే తను పెట్టిన భారీ ఖర్చుకు ఉదాహరణ' అని చెప్పాడు.

తరువాత ముఖ్య అతిధి లేచి బిల్డరు బుచ్చేశ్వర రావు సేవను తెగ పొగిడి కూర్చున్నాడు. తరువాత బిల్డరు బుచ్చేశ్వరరావు అపార్టుమెంటు నెంబరు ఒకటి నుంచి అరవయ్యో నెంబరు అపార్టుమెంటువరకు వాటి వాటి సొంతదారులను స్టేజీమీదకు పిలిచి అందరికీ పరిచయం చేసాడు.

తరువాత ముఖ్య అతిధి స్టేజీ దిగి బిల్డరు, ఇంజనీరు, ఫ్లాటు ఓనర్లు, వాళ్ళ బంధువులు వెంట రాగా 'గృహలక్ష్మి అపార్టుమెంట్స్' ప్రహరీ మెయిన్ గేటుకు కట్టిన ముప్ఫయి అడుగుల పొడవున్న రంగురంగుల రిబ్బను ముందు నిలబడ్డాడు. తన ప్రక్కనే వున్న అందమైన అమ్మాయి పట్టుకున్న పళ్ళెంలోంచి కత్తెర తీసుకుని సదరు రిబ్బన్ కట్ చేసాడు. చప్పట్లు మారుమ్రోగాయి.

చప్పట్లు ఆగాయో లేదో ఫెళఫెళమన్న శబ్దం. భయంకరమైన ఉరుములు, మెరుపులతో కూడిన వర్షపురాత్రి తళుక్కున మెరిసే మెరుపులా భూమిలోంచి భవనం ఆరవ అంతస్థువరకూ పది అడుగులకొకటి చొప్పున అరచేతి మందాన పగుళ్ళు పడ్డాయి.

అందరూ అలా చూస్తుండగానే సముద్రం ఫీంకరించినట్లు, అభిమాన హీరోలకు నిరంతరంగా ఔట్లు పేలినట్లు ఆరంతస్థులున్న గృహలక్ష్మి అపార్టుమెంట్స్ భవనం వడివడిగా కూలిపోసాగింది.

అంతే.. అక్కడున్న జనం 'చచ్చాంరా బాబో' అంటూ రోడ్డుమీద పరుగులు పెట్టి ప్రాణాలు దక్కించుకున్నారు.

అరగంటకల్లా ఆ ఆరంతస్థుల గృహలక్ష్మి అపార్టుమెంట్స్ భవనం పదడుగుల ఎత్తు మట్టిదిబ్బగా మారిపోయింది. అది నగరంలో గొప్ప వార్తయిపోయింది. జనం తండోపతండాలుగా వచ్చి చూసిపోతున్నారు.

సోమప్పకు మన సంతా మొద్దుబారిపోయింది. లోను నాలుగు లక్షలూ, స్థలమమ్మిన లక్షా, లోకల్‌గా అప్పుతెచ్చిన లక్షా సర్వనాశనమైపోయింది. ఆస్తిపోయింది కానీ అప్పులు మిగిలాయి. తను పెట్టుకున్న ఆశలు గాలిమేడలయ్యాయి. పెంచుకున్న కోరికలు పేకమేడలయ్యాయి. ఆ రాత్రి సోమప్పకు మైల్డ్‌గా హార్ట్‌ఎటాక్ వచ్చింది. ఇది తెలిసి రామప్ప, శాస్త్రి హడావుడిగా పరుగెత్తుకువచ్చారు.

''సోమప్పా! గతాన్ని మర్చిపో. బిల్డరును కలుసుకో. అపార్టుమెంటు ఇన్సూరెన్స్ చేసుంటాడు. అంతో ఇంతో డబ్బివ్వకపోడు. లేదా ఇంకో అపార్టుమెంటయినా కట్టించకపోడు'' అన్నాడు శాస్త్రి.

''సోమప్పా బాధపడకురా. మన అదృష్టం బాగుంది. ఇంకా ఎవరూ గృహ ప్రవేశం చేయలేదు. దానికి సంతోషించాలి మనం'' అంటూ ఓదార్చాడు రామప్ప.

''రామప్పా! నేనే తెలివిగలవాడినని విర్రవీగినందుకు నాకు గర్వభంగమైందిరా. నీలాగా నేనూ అత్యాశకు పోకుండా వచ్చినంత వరకూ ఒక ఇల్లు వేసుకుని వుంటే నా ఆస్తి నాకుండేదిరా'' అంటూ కళ్లనీళ్ళు పెట్టుకున్నాడు సోమప్ప.

చివరకు ఎల్లాగైతేనేం రామప్ప, శాస్త్రిల ఓదార్పుతో మామూలు మనిషయిన సోమప్ప మరుసటిరోజు బిల్డరు దగ్గరకు వెళ్లి వచ్చాడు.

''అంతంత పెద్ద గుమ్మడికాయలు గుమ్మాలకు కట్టడమే అపార్టుమెంట్లు కూలడానికి కారణమయ్యిందని బిల్డరు అంటే, అపార్టుమెంట్సు ఓపెనింగ్ అప్పుడు అంత పెద్దగా చప్పట్లు కొట్టినందువల్లే ఆ శబ్దానికి భవనం పగుళ్ళిచ్చి కూలిపోయిందని ఇంజనీరు చెరో పిచ్చి కారణం చెప్పారురా'' అంటూ పిచ్చిగా తల పీక్కున్నాడు సోమప్ప.

''జరిగిన నష్టానికి పరిహారమడిగితే అరవై అడుగుల ఎత్తులో ప్లాను ప్రకారం నా అపార్టుమెంటు ఆకాశవీధిలో వుందనీ, అది ఎప్పటికీ నాదేనని, దానిని ఆక్రమించే హక్కు ఎవరికీ లేదని బల్ల గుద్ది మరీ చెప్పాడు బిల్డరు. ఒరే అపార్టుమెంట్లని ఆశపడ్డం నాదే బుద్ధితక్కువరా'' మళ్ళీ భోరుమన్నాడు సోమప్ప.

''లేదురా! నీ అభిప్రాయం తప్పు. నేటి సంస్కృతికి, పెరుగుతున్న జనాభాకి అపార్టుమెంటులే సూటబుల్. ఎక్కడో ఏదో జరిగిందని అందరినీ తప్పు పట్టకూడదు. అందుకే మనం అత్యాశలేని బిల్డర్‌ని వెతుక్కోవాలి. అలాగే క్వాలిఫైడ్ ఇంజనీరు కట్టిస్తున్నాడా, అనుభవంగల పనివాళ్ళున్నారా, మంచి మెటీరియల్‌తో కట్టిస్తాడా అనేది కూడా విచారించాలి. అలాంటి బిల్డర్లు, ఇంజనీర్లు, పనివాళ్ళు అన్నిచోట్లా ఉన్నారు. కాకపోతే వాళ్ళను వెతుక్కోవడమే కష్టం. వాళ్ళయితే భవనం ఇన్సూరెన్స్ కూడా చేయిస్తారు. అప్పుడు ఇన్సూరెన్స్ వాళ్ళే నేల పరిస్థితి దగ్గరనుంచి, బిల్డింగ్ డిజైన్ వరకు అన్నీ వాళ్ళే విచారిస్తారు. అప్పుడు మనకెవరూ చెవిలో పువ్వు పెట్టరు'' అంటూ సోమప్ప భుజం తట్టాడు శాస్త్రి.

★